సెప్టెంబర్ 16, 2004

## చిల్లర నాణేలు చట్టబద్ధమైనవే
## రిజర్వు బ్యాంకు ప్రకటన

వ్యాపారులు, రవాణా సంస్థలు, చిల్లర దుకాణాదారులు, 50 పైసలు, 25 పైసల నాణేలకు చట్టబద్ధత లేదనో, బ్యాంకు శాఖలు వాటిని అంగీకరించటం లేదనే నెపంతో ఈ నాణేలను స్వీకరించడం లేదన్న వార్తలు/ఫిర్యాదులు బ్యాంకు దృష్టికి వచ్చాయి.

25 పైసలు మరియు 50 పైసల నాణేలకు చట్టబద్ధత ఉందని, ఇకపై కూడా ఉంటుందని, వాటిని స్వీకరించడానికి వెనుకాడటం సరికాదని బ్యాంకు ఈ ప్రకటనలో స్పష్టం చేస్తోంది. వాణిజ్య బ్యాంకుల శాఖలన్నిటిని ఈ చిల్లర నాణేలను స్వేచ్ఛగా స్వీకరించమని బ్యాంకు ఆదేశించింది. రిజర్వు బ్యాంకు కార్యాలయాల్లో కూడా ఈ నాణేలను బ్యాంకు నోట్ల మార్పిడి వ్యవహారాల్లో స్వీకరిస్తారు.

25 పైసలు, 50 పైసల నాణేలను బ్యాంకు చెలామణి నుంచి ఉపసంహరించిందన్న పుకార్లను ప్రజలు నమ్మరాదని బ్యాంకు తమ ప్రకటనలో కోరింది. ఈ నాణేలకు చట్టబద్ధత ఉందని, ఇకపై కూడా ఉంటుందని బ్యాంకు మరోమారు స్పష్టం చేస్తోంది.

**పి.వి.సదానందన్**
మేనేజర్

పత్రికా ప్రకటన : 2004 - 2005/307